నమస్తే తెలంగాణ

# కిశోర బాలికలకు ఆరోగ్య కిట్లు అందజేత

శంషాబాద్ రూరల్, అగస్టు 12: ఎగ్జిబిషన్ సొసైటీ యాజమాన్యం ఆధ్వర్యంలో సరోజినీనాయుడు వనితా ఫార్మసీ మహావిద్యాలయం ఆధ్వర్యంలో ఉన్నత్ భారత్ అభియాన్‌లో భాగంగా కిశోరీ శక్తి యోజన కార్యక్రమాన్ని బుధవారం పెద్దగోల్కొండ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. కిశోర బాలికలు, మహిళలకు ఆరోగ్యం, పరిశుభ్రత, డిజిటల్ అక్షరాస్యత,వృత్తి నైపుణ్యాలు, పోషకాహారంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. 130 మంది మహిళలకు అవసరమైన ఆరోగ్య కిట్లు, డిజిటల్ విద్య కోసం డెస్కటాప్ కంప్యూటర్లు, ఫిండర్, టైలరింగ్ కోసం కుట్టు మిషన్లు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లావణ్య, జితేందర్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ సురేష్, సందీప్ పాల్గొన్నారు.




కంప్యూటర్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

13/08/2026 | Hyderabad | Page : 9
Source : https://epaper.ntnews.com/

జ్ఞాన తెలంగాణ




# శంషాబాద్ పెద్ద గోల్కొండ ఉన్నత్ భారత్ అభియాన్ కిశోరీ శక్తి యోజన కార్యక్రమం

■ ఆరోగ్యం అక్షరాస్యత వృత్తి నైపుణ్యం పై అవగాహన

**జ్ఞానతెలంగాణ,రాజేంద్రనగర్:** ఇలాంటి కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి ఉన్నత భారత అభియాన్ కిషోర్ శక్తి వచనా కార్యక్రమంలో అధికారులు అవగాహన కల్పించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద గోల్కొండ గ్రామంలో బుధవారం ఎగ్జిబిషన్ సొసైటీ యాజమాన్యం ఆధ్వర్యంలోని సరోజినీ నాయుడు వనితా ఫార్మసీ మహావిద్యాలయం (ఎస్ ఎస్ వి పి ఎం వి ),ఉన్నత్ భారత్ అభియాన్ (యు బి ఏ )లో భాగంగా కిశోరీ శక్తి యోజన (కే ఎస్ వై ) కార్యక్రమాన్ని జి ఎచ్ ఎం సీ షంషాబాద్ పరిధిలోని పెద్ద గోల్కొండ గ్రామం ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు .ఈ కార్యక్రమం ద్వారా కిశోర బాలికలు, మహిళలకు ఆరోగ్యం, పరిశుభ్రత, డిజిటల్ అక్షరాస్యత, వృత్తి నైపుణ్యాలు పోషకాహార అవగాహనపై శిక్షణ అందించారు. సుమారు 130 మందికి కిట్లు పంపిణీ చేయగా, డిజిటల్ విద్య కోసం డెస్క్‌టాప్ కంప్యూటర్, ప్రింటర్, టైలరింగ్ మెషిన్ అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఎస్ వి పి ఎం వి యాజమాన్యం, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యుల ప్రోత్సాహంతో, అలాగే జోసల్ కమిషనర్, జి ఎచ్ ఎం సీ షంషాబాద్, డిప్యూటీ కమిషనర్, వార్డు అధికారి, ఏరియా అధికారులు పెద్ద గోల్కొండ ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు . ఈ అందరి సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. డా. ఆర్. రమేష్, అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్ ఐ ఆర్ ది పి ఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. యూ బి ఏ కార్యక్రమానికి ఆయన ప్రధాన స్థంభంగా నిలిచి, ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారు.కార్యక్రమాన్ని పాఠశాల,ప్రధానోపాధ్యాయురాలు ఎ. సి. లావణ్య, డా. జితేందర్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డి . సురేష్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర కే . సందీప్ , సహాయక సిబ్బంది, పాఠశాల సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు.ఎస్ ఎన్ వి పి ఎం వి కి చెందిన 22 మంది విద్యార్థి వాలంటీర్లు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. కె. శ్రావ్య శ్రీ, శ్రీలక్ష్మి, అభిషేక్, అశోక్ తదితర విద్యార్థి వాలంటీర్లు కార్యక్రమ నిర్వహణలో విశేషంగా సహకరించారని తెలిపారు.

నమస్తే తెలంగాణ

# కిశోర బాలికలకు ఆరోగ్య కిట్లు అందజేత

శంషాబాద్ రూరల్, అగస్టు 12: ఎగ్జిబి షన్ సొసైటీ యాజమాన్యం ఆధ్వర్యంలో సరోజనీనాయుడు వనితా ఫార్మసీ మహావి ద్యాలయం ఆధ్వర్యంలో ఉన్నత్ భారత్ అభియాన్‌లో భాగంగా కిశోరీ శక్తి యోజన కార్యక్రమాన్ని బుధవారం పెద్దగోల్కొండ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. కిశోర బాలికలు, మహిళలకు ఆరోగ్యం, పరి శుభ్రత, డిజిటల్ అక్షరాస్యత,వృత్తి నైపు ణ్యాలు, పోషకాహారంపై అవగాహన కల్పిం చినట్లు చెప్పారు. 130 మంది మహిళలకు అవసరమైన ఆరోగ్య కిట్లు, డిజిటల్ విద్య కోసం డెస్కటాప్ కంప్యూలర్లు, ఫిండర్, టైల రింగ్ కోసం కుట్టు మిషన్లు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లావణ్య, జితేందర్, ఫ్యాకల్టీ కోఆర్డి నేటర్ సురేష్, సందీప్ పాల్గొన్నారు.




కంప్యూటర్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

13/08/2026 | Hyderabad | Page : 9
Source : https://epaper.ntnews.com/

ఆంధ్రప్రభ

Scan to Read Full Paper

### పెద్ద గోల్కొండ గ్రామంలో ఉన్నత్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో

# కిశోరీ శక్తి యోజన కార్యక్రమం






శంషాబాద్, ఆగస్టు 12 (ఆంధ్రప్రభ): ఎగ్జిబిషన్ సొసైటీ యాజమాన్యం ఆధ్వర్యంలోని సరోజినీ నాయుడు వనితా ఫార్మసీ మహావిద్యాలయం ఉన్నత్ భారత్ అభియాన్‌లో భాగంగా కిశోరీ శక్తి యోజన కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ శంషాబాద్ పరిధిలోని పెద్ద గోల్కొండ గ్రామం ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా కిశోర బాలికలు, మహిళలకు ఆరోగ్యం, పరిశుభ్రత, డిజిటల్ అక్షరాస్యత, వృత్తి నైపుణ్యాలు మరియు పోషకాహార అవగాహనపై శిక్షణ అందించారు. సుమారు 130 మందికి కిట్లు పంపిణీ చేయగా, డిజిటల్ విద్య కోసం డెస్క్‌టాప్ కంప్యూటర్, ప్రింటర్ మరియు టైలరింగ్ మెషిన్ అందజేశారు. ఈ కార్యక్రమం ఎస్ఎన్‌వీపీఎంవీ యాజమాన్యం, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యుల ప్రోత్సాహంతో, అలాగే శంషాబాద్ జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, వార్డు అధికారి, ఏరియా అధికారులు మరియు పెద్ద గోల్కొండ ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. అందరి సహకారానికి డా.ఆర్.రమేష్, అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్ఐఆర్‌డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూబీఏ కార్యక్రమానికి ఆయన ప్రధాన స్తంభంగా నిలిచి, ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ.సి.లావణ్య, డా.జితేందర్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ సురేష్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్, సందీప్, సహాయక సిబ్బంది, పాఠశాల సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు. ఎస్ఎన్‌వీఎంవీకి చెందిన 22 మంది విద్యార్థి వాలంటీర్లు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. కె.శ్రావ్య శ్రీ, శ్రీలక్ష్మి, అభిషేక్, అశోక్ తదితర విద్యార్థి వాలంటీర్లు కార్యక్రమ నిర్వహణలో విశేషంగా సహకరించారు.

సాక్షి

# 'కిశోరి శక్తి యోజన' ప్రారంభం

శంషాబాద్‌రూరల్: 'ఉన్నత్ భారత్ అభియాన్'లో భాగంగా బుధవారం పెద్దగోల్కొండ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 'కిశోరి శక్తి యోజన'కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎగ్జిబిషన్ సొసైటీ, సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు, మహిళల ఆరోగ్యం, పరిశుభ్రత, డిజిటల్ అక్షరాస్యత, వృత్తి నైపుణ్యాలు, పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డెస్క్‌టాప్ కంప్యూటర్లు, ప్రింటర్, టైలరింగ్ మెషిన్, కిట్లను పంపిణీ చేశారు.

13/08/2026 | Rajendranagar | Page : 11
Source : https://epaper.sakshi.com/